ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
మంచిర్యాల
జిల్లా వార్తలు
5
బుధవారం 14 ఆగస్టు 2024





పాఠశాలలో తనిఖీ నిర్వహిస్తున్న ఏసీబీ అధికారులు

రేషన్‌కార్డుల జారీకి మోక్షం

- సబ్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రజలు
- జిల్లాలో అర్హతగల దరఖాస్తులు 15వేల పైచిలుకు
- విధివిధానాల అనంతరం అర్హుల గుర్తింపునకు చర్యలు



రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, అర్హతగల వారికి త్వరలో కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం కలుగ నుంది. ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందజేసే క్రమంలో విధివిధానాలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్ కమిటీని నియమించింది.

మంచిర్యాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): త్వరలోనే కొత్త తెల్లరేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రేషన్ కార్డులు పొందేందుకు అర్హతలున్న ప్రజలు సంవత్సరాల తరబడి వాటి కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోగా, బీఆర్ఎస్ హయాంలో రెండున్నర సంవత్సరాల క్రితం మళ్లీ ఆ ప్రస్తావన వచ్చింది. 2021 జూన్‌లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటనతో కొత్త కార్డుల ప్రక్రియ తెరపైకి రాగా, అర్హత గల వారి నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించారు. రెండున్నర ఏళ్లు గడిచినా తిరిగి కొత్త కార్డుల ఊసే ఎత్తకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 2 లక్షల 19 వేల 162 మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. లబ్ధిదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు జిల్లాలోని 311 గ్రామ పంచాయతీల పరిధిలో 423 చౌక ధరల దుకాణాలు అందుబాటులో ఉన్నాయి. ఆయా దుకాణాల ద్వారా కార్డులున్న లబ్ధిదారులకు నెలనెలా రేషన్ అందుతోంది. జిల్లాలోని మొత్తం రేషన్ కార్డుల్లో అంత్యోదయ కార్డుల లబ్ధిదారులు 15, 417 కార్డులు ఉండగా, ఆహార భద్రత కార్డులు 2 లక్షల 3వేల 575, అన్నపూర్ణ 170 కార్డులు ఉన్నాయి.

సబ్ కమిటీ నియామకంతో..

కొత్త రేషన్ కార్డుల జారీ కోసం క్యాబినెట్ స్థాయిలో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చైర్మన్‌గా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను సభ్యులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కొత్తరేషన్ కార్డుల జారీ కోసం అవసరమైన విధి విధానాలను రూపొందించి సబ్ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేయనుంది. సబ్ కమిటీ సిఫార్సు మేరకు రేషన్ కార్డుల జారీ విషయమై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. ఆరోగ్యశ్రీ ప్రయోజనం కోసం కొందరు తెల్లకార్డులు తీసుకుంటుండటంతో.... ప్రజా పంపిణీ వ్యవస్థకు, ఆరోగ్య శ్రీ పథకానికి వేర్వేరుగా తెల్లరేషన్‌కార్డులు అందజేసే చర్యలు చేపట్టనున్నట్లు ఇటీవల సమావేశమైన సబ్ కమిటీ పేర్కొంది. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం పట్టణాల్లో రూ. 2 లక్షల లోపు, గ్రామాల్లో రూ. లక్షన్నర వార్షికాదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు లేదా చెల్క 7.5 ఎకరాల లోపు ఉన్నవారికే తెల్లకార్డులు ఇవ్వాలని ప్రతిపాదించింది. మరోవైపు దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న వారు ఎవరూ తెల్లకార్డు అవకాశం కోల్పోకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు సన్నద్ధం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయంతో దరఖాస్తు చేసుకున్న వారిలో ఆనందం వెల్లివిరుస్తోంది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత కొత్త రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు ఆహ్వానించింది. కాంగ్రెస్ ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీల్లో భాగంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలో డిసెంబరులో దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ మేరకు మొత్తం 18 వేల 426 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం స్వీకరించిన వాటిలో వివిధ కారణాల చేత అర్హత లేని 3,200 మందికి చెందిన దరఖాస్తులను అధికారులు రద్దు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇంకా 15వేల 226 మందికి కొత్త రేషన్‌కార్డులు అందజేయవలసి ఉంది.

చిగురిస్తున్న ఆశలు..

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటుండడంతో ఇప్పటి వరకు దరఖాస్తు చేస్తున్న ప్రజల ఆశలు చిగురిస్తున్నాయి. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జూలైలో సివిల్ సప్లై అధికారులతో నిర్వహించిన సమీక్షలో కొత్తరేషన్‌కార్డు దరఖాస్తులపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ విధంగానే ప్రభుత్వం సబ్ కమిటీ వేయడంతో దరఖాస్తుదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఎనిమిది నెలల్లోనే తెల్లరేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించడంతో దరఖాస్తుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గిరిజన పాఠశాలలో ఏసీబీ అధికారుల తనిఖీలు

వేమనపల్లి, ఆగస్టు 13: వేమనపల్లిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అవినీతి నిరోధక శాఖ కరీంనగర్ డీఎస్పీ వీవీ రమణమూర్తి ఆధ్వర్యంలో సీఐలు కృష్ణకుమార్, కరుణాకర్‌లు తూనికలు, కొలతలు, శానిటేషన్, ఆడిట్, ఫుడ్‌సేఫ్టీ శాఖలకు సంబంధించిన అధికారుల తో కలిసి ఎనిమిది గంటల పాటు పాఠశాలలో తనిఖీలు చేపట్టారు. పాఠశాలలో నిర్వహి స్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఆహారానికి సంబంధించిన రిజిష్టర్‌లను తనిఖీ చేశారు.విద్యార్థులకు పెట్టే భోజనాన్ని, వంట గదులను, పడుకునే గదులను పరిశీలించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల మండలమైన వేమనపల్లి ఆశ్రమ పాఠశాలలో సాధారణ తనిఖీల్లో భాగంగా పరిశీలించామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో 272 మంది విద్యార్థులకు గాను 172 మంది విద్యార్థులే ఉన్నట్లు సిబ్బంది చెబుతున్నారని తెలిపారు. విద్యార్థులకు పెట్టే ఆహారంకు సంబంధించి బియ్యం వాడకంలో తేడాలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. పాఠశా లలో మూత్రశాలలు, మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండి దుర్గంధం వెదజల్లుతున్నట్లు తెలిపారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు శుభ్రపరిచే మెటీరియల్స్ ప్రభుత్వం నుంచి రాకపోవడంతో సరిగ్గా శుభ్రం చేయడం లేదని స్కావెంజర్లు డీఎస్పీకి తెలిపారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. తనిఖీలు చేసిన 31 రిజిష్టర్‌ల జిరాక్స్ ప్రతులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పరిశీలించిన నివేదికలను ప్రభుత్వానికి అందించనున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఎవరైనా అధికారులు లంచం అడిగితే 91543 88954, 9154388963 నంబర్లు, టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని సూచించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

కోటపల్లి, ఆగస్టు 13: ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్ అన్నారు. కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, రిజిష్టర్‌లు, వైద్య సేవలను , ల్యాబ్, మందులు తదితర అంశాలపై పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణులకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా సేవలు అందించాలని చెప్పారు. అలాగే ప్రసవాలు పెంచాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పీవో అనిల్, ఆసుపత్రి వైద్యాధికారిణి అరుణశ్రీ ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఏసీసీ, ఆగస్టు 13: నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డే స్కాలర్‌గా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 11లోగా దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 13లోగా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా డీఈవో కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ హార్డ్ కాపీలను అందజేయాలని సూచించారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

కోటపల్లి, ఆగస్టు 13: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం డిమాండ్ చేశారు. మండలంలోని సూపాక గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సంఘం గ్రామ కమిటీ గౌరవాధ్యక్షుడు తలండి ముత్తయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సంద్భంగా ఎర్మ పున్నం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆదివాసీల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. అటవీ సంరక్షణ చట్టం పేరుతో అడవులను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నా యన్నారు. ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి నిధులను కేటాయించాలని, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగు పర్చాలని చెప్పారు. పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారుల వేధింపులు మానుకోవా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు తలండి మల్లేష్, రాజేష్, మాజీ ఎంపీటీసీ మారిశెట్టి తిరుపతి, ఆదివాసీ నాయకులు సమ్మయ్య, సంపత్, పుష్ప, మాయక్క, మల్లక్క, బానక్క, స్వప్న, మంగ, మల్లేష్, పున్నం, సమ్మయ్య, మల్లయ్య, హనుమయ్య, సడవలి, మహేష్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

గంగారంలో ఇల్లు దగ్ధం

చెన్నూరు, ఆగస్టు 13: మండలంలోని గంగారం గ్రామంలో సోమవారం రాత్రి తాటికొండ చంద్రయ్యకు చెందిన ఇల్లు మంటలు అంటుకుని కాలిపోయింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రయ్య తన భార్యతో కలిసి చెన్నూరులోని తన కూతురు ఇంటికి సోమవారం వెళ్లాడు. రాత్రి సమయంలో గ్యాస్ లీక్ అయి ఇంట్లో మంటలు చెలరేగాయి. స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. ప్రమాదంలో ఇంట్లో బీరువాలో ఉన్న రూ. 3.50 లక్షల నగదు, తులం బంగారం, ఏడు క్వింటాళ్ల బియ్యం, వెండి, ఇంటి సామగ్రి కాలిపో యింది. సుమారు రూ. 6 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు ఆర్ఐ తెలిపారు. బాధితు లను మాజీ జడ్పీ ఉపాధ్యక్షుడు మూల రాజిరెడ్డి తదితరులు పరామర్శించారు.

మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ల చోరీ

కోటపల్లి, ఆగస్టు 13: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్,కళాశాలలో ఏడు కంప్యూటర్లు చోరీకి గురయ్యాయి. ఇటీవల శని, ఆదివారాలు రెండు రోజులు సెలవు రావడంతో ఆ రోజుల్లో కంప్యూటర్‌లు చోరీకి గురైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మరెడ్డి పోలీసులకు పిర్యాదు చేశారు. స్కూల్‌లోని ల్యాబ్‌కు తాళం వేసి ఉండగా వేసిన తాళం వేసినట్లే ఉండడం, కంప్యూటర్‌లు చోరీకి గురి కావడంతో అనుమానాలు తలెత్తుతున్నాయి. చోరీ ఘటనపై మంగళవారం చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐరాజేందర్‌లు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. మరోవైపు క్లూస్ టీం, క్రైం బృందాలు విచారణ చేపట్టాయి. అయితే కంప్యూటర్‌లు ఉన్న గదిలో సీసీ కెమెరా ఉండగా దొంగతనం చేసిన అపరిచిత వ్యక్తి సీసీ కెమెరాపై కవర్ కప్పడంతో ఎలాంటి చిత్రాలు రికార్డు కాలేదు. కాగా వచ్చిన అపరిచిత వ్యక్తి ముఖానికి తలకు బట్ట కట్టుకుని ఉండడంతో అతను ఎవరనే దానిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. రూ. 2.10 లక్షల విలువైన కంప్యూటర్‌లు చోరీకి గురి కాగా ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు.

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్యాయత్నం

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 13: జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల ప్రాంతానికి చెందిన ఓ వివాహిత అనారోగ్యంతో మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గర్మిళ్ల ప్రాంతానికి మామిడిశెట్టి స్వప్న కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా నయం కాకపోవడంతో మనస్థాపానికి గురై మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో హేర్ డై తాగింది. స్వప్న పక్కనే ఉన్న ఆమె ఇద్దరు కుమారులు ఆరుష్ (7), ఆర్యన్ (6) అదే బాటిల్ తీసుకొని తాగారు. అనంతరం ఆమె తన భర్తకు ఫోన్ చేసి తాను ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు చెప్పింది. అయన అందుబాటులో లేకపోవడంతో కుటుంబసభ్యులకు సమాచారం అందించగా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి మెరుగ్గా ఉందని వైద్యులు తెలిపారు.

కార్మికుల సేవకే జీవితం అంకితం

మందమర్రిటౌన్, ఆగస్టు 13: కార్మికుల కోసమే తన జీవితం అంకితం చేస్తానని , కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు వెళ్తానని ఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాత్రి స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఆయనకు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబీకులతో కలిసి హాజరై మాట్లాడారు. జనక్ ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, సూర్యనారాయణ, బాస్కర్, వెంకటస్వామి, బిక్షపతి పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ



ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, ఆగస్టు 13: చెన్నూరులోని ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాల యంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఈజీఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కిష్టంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. నర్సరీని పరిశీలించి మొక్కలను సంరక్షించాలని సూచించారు. గ్రామంలోని బొమ్మవాడలో శానిటేషన్, క్లోరినేషన్ పనులను పరిశీలించి సూచనలు చేశారు. తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో అజ్మత్ ఆలీ, ఏపీవో గంగాభవానీ తదితరులు ఉన్నారు.

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



హాజీపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు, విద్యార్థులు

హాజీపూర్, ఆగస్టు 13: ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్ర మంలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పాఠశాలల విద్యార్థులతో కలిసి జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి ఒక పండగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం స్వామిరెడ్డి, నాయకులు మోట పలుకుల తిరుపతి, ఎనగందుల కృష్ణమూర్తి, మాధవరపు వెంకటరమణరావు, సత్యం, ప్రశాంత్, అశ్విన్, శ్రీనివాస్, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: ప్రధాని మోదీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. హర్ ఘర్ తిరంగా యాత్రను శ్రీరాంపూర్‌లోని కటిక దుకాణాల నుంచి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీని రఘునాథ్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్, ప్రధాన కార్యదర్శులు పొన్నవేని సదయ్య, కుర్రె చక్రవర్తి, ఉపాధ్యక్షులు సామ్రాజ్ రమేష్, కోరెపు మహేందర్, శక్తికేంద్రం ఇన్‌చార్జిలు మిడిదొడ్డి సతీష్, శ్రీనివాస్, విజయ్, శ్రీకాంత్, సుమన్, నరేందర్, కనుకయ్య, రణదీప్, తిరుపతి, పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మువ్వన్నెల జెండాలు పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, శ్రీకాంత్, నాయకులు గోపాల్, తిరుపతి, రాజన్న, చిన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటరూరల్: బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని విద్యార్థులతో కలిసి గాంధీ విగ్రహం నుంచి ఉత్కూరు చౌరస్తా వరకు చేపట్టారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు హరిగోపాలరావు, సిద్దార్థ, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జైపూర్: ఎస్టీపీపీలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుంచి ఎస్టీపీపీ సీఐఎస్ఎఫ్ యూనిట్ వరకు ప్రజలందరికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలని సూచించారు. కార్యక్రమంలో కమాండెంట్ యోగేష్ పార్మర్, అధికారులు జేఎస్‌సింగ్, శ్రీనివాసులు, సుధాకర్, మదన్ మోహన్, శ్రీనివాస్, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోర్కుట శంకర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాళ్లవాగుపై వంతెన నిర్మించాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్థులు

నస్పూర్, ఆగస్టు 13: ఊరు మందమర్రి, మామిడిగూడం, పెద్ద ధర్మారం గ్రామాలకు రవాణా సౌకర్యం కోసం రాళ్లవాగుపై వంతెన నిర్మించాలని మంగళవారం నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ ఎదుట టీడీపీ పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం మందమర్రికి వెళ్లాలంటే 15 కిలో మీటర్ల ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. వాగు పై వంతెన లేకపోవడం వలన వర్షకాలం గ్రామాల ప్రజలు రాకపోకలకు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంతకు ముందు వాగు ప్రవాహం దాటే క్రమంలో కొందరు కొట్టుకుపోయారన్నారు. అస్పత్రికి వె ళ్లాలన్నా, స్కూల్‌కు విద్యార్థులు పోవడానికి సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. సమస్య పరిష్కరించి గ్రామాల ప్రజలకు దూరభారం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ శారీఫా, మంద మర్రి పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్, నాయకులు కారం రాజు, జయశ్రీ, జూపాక సంధ్యా, నర్సయ్య, రసూల్, తిరుపతి, నాగలక్ష్మి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించనున్న వేణుగోపాల్‌రావు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 13: మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు హాజరై జెండా ఆవిష్కరించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

సింగరేణి అభ్యున్నతికి తోడ్పడాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 13: ఏరియాలో ఏరియా స్టోర్స్ డీజీఎం గా పనిచేసి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజనీర్‌గా వెళ్తున్న యాదయ్య, జియాలజిస్టుగా పనిచేసి కార్పొరేట్‌కు బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్‌ను జీఎం సంజీవరెడ్డి సన్మానించారు. అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు పట్టణ బంద్‌కు పిలుపు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 13: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలు, దౌర్జన్యాలను ఖండిస్తూ బుధవారం పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావే శంలో అధ్యక్షుడు డేగ రవీందర్ మాట్లాడుతూ ఐబీ చౌరస్తా నుంచి నిర్వహించే ర్యాలీలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రైవేటు బస్సు డ్రైవర్‌కు ఏడాది జైలు శిక్ష

ఏసీసీ, ఆగస్టు 13: ప్రైవేటు బస్సు డ్రైవర్‌కు ఏడాది కఠిన కారాగార శిక్ష విధిస్తూ మంచిర్యాల మొదటి అదనపు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఉపనిషద్వానీ మంగళవారం తీర్పు వెల్లడించారు. జూలై 17, 2017న నస్పూర్ గేట్ ఏరియా వద్ద రోడ్డు దాటుతున్న కట్కూరి లింగయ్యను గోదావరిఖని నుంచి మంచిర్యాల వైపు వస్తున్న ప్రైవేటు బస్సు నడిపిస్తున్న డ్రైవర్ న్యాడం ఆనందం ఢీకొట్టాడు. దీంతో లింగయ్య తలకు, చేతులకు బలమైన గాయాలై రోడ్డుపై పడిపోయాడు. బంధువులు లింగయ్యను మంచిర్యాల ఆస్పత్రికి తరలించగా వైద్యుల సూచన మేరకు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. లింగయ బంధువుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ దత్తాత్రి కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరు పరిచి చార్జీసీట్ దాఖాలు చేశారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్ నాగరాజు సహకారంతో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు షహీన్‌సుల్తానా, నంది రవీందర్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో జడ్జి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

జీవితంపై విరక్తితో వృద్ధురాలి ఆత్మహత్య

హాజీపూర్, ఆగస్టు 13: మండలంలోని దొనబండ గ్రామానికి చెందిన రాగుల విమలమ్మ (85) అనే వృద్ధురాలు జీవితంపై విరక్తి చెంది బావిలోకి దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం విమలమ్మకు పక్షవాతం వచ్చింది. వృద్ధాప్యం, పక్షవాతం, కళ్లు కనిపించకపోవడంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం తన ఇంటి వెనకాల ఉన్న బావిలో దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు చెప్పారు. విమలమ్మ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

సంక్షిప్తం..

- దండేపల్లి: బెల్లంపల్లిలో శంశనగర్ యూపీహెచ్‌సీ ప్రభుత్వ ఆస్పత్రిలో ఆశా వర్కర్‌పై దురుసుగా ప్రవర్తించిన హెల్త్ సూపర్‌వైజర్ మధుపై కఠిన చర్యలు తీసుకోవాలనిమండల ఆశా వర్కర్లు స్థానిక పోలీసుస్టేషన్, మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో ప్రసాద్‌ను కలిసి ఫిర్యాదు, వినతిపత్రాన్ని అందజేశారు.
- శ్రీరాంపూర్, ఐటీఐలో ప్రవేశానికి మూడో విడతలో భాగంగా అర్హులైన అభ్యర్థులకు దరఖాస్తు గడువు ఈ నెల 12 వరకు ఉండగా, దానిని 17వ తేదీ వరకు గడువు పొడిగిస్తూ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు శ్రీరాంపూర్ ఐటీఐ ప్రిన్సిపాల్ టి సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

- జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్ఆర్‌సీ) జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీరాంపూర్‌కు చెందిన శ్రీపతి రాములును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆవుల రాజేష్ యాదవ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

- ఏసీసీ: మంచిర్యాల పట్టణంలోని 9వ వార్డుల శ్రీలక్ష్మీనగర్ పార్కులో మంగళవారం కౌన్సిలర్ బొలిశెట్టి సునీత ఆధ్వర్యంలో ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు.
- లక్షెట్టిపేటరూరల్: ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో విద్యుత్ అధికారుల సేవలను గుర్తించి సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులను ప్రోత్సహిస్తున్నారు. లక్షెట్టిపేట ఏడీఈ ప్రభాకర్‌రావు ఉమ్మడి ఆదిలాబాద్ సర్కిల్ పరిధిలోని ఉత్తమ ఏడీఈగా ఎంపికయ్యారు.
- నస్పూర్: మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో వారోత్సవాల సందర్భంగా నస్పూర్‌లోని భరోసా కేంద్రం ఆవరణలో మంగళవారం అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.
- మంచిర్యాల అర్బన్: జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు పంపిణీ వ్యవస్థను పటిష్టం చేస్తామని మంచిర్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ శ్రావణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
- జన్నారం: జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ విద్య పర్యవేక్షకుడు అంజయ్య మంగళవారం రాఘవేంద్ర , కరిమల కళాశాలలను సందర్శించారు. తరగతి గదుల్లో బోధన తీరును పరిశీలించారు.
- మంచిర్యాల కలెక్టరేట్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేని శంకర్ తండ్రి సమ్మన్న తీవ్ర అనారోగ్యంతో ఉండడంతో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పరామర్శించారు.
- జైపూర్: ఇటీవల డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన చంద్రపూర్‌కు చెందిన ఆర్కే గజానంద్‌ను మంగళవారం కోర్టులో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ రవి ఏడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.
- భీమారం: మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ యూత్ ఆక్టివిటీ చీఫ్ కో ఆర్డినేటర్ పున్నం చంద్, జోన్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

రెబ్బెన, ఆగస్టు 13: పంద్రాగస్టు రోజున ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి అంజనేయులుగౌడ్ తెలిపారు. సోమవారం గోలేటిలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారిని స్మరించుకొని దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఇంటిపై జెండాను ఎగురవేయాలన్నారు. ఈ సందర్భంగా 150 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కృష్ణకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు సంతోష్ మసాడే, రవి తేజ, పీఈటీ భాస్కర్‌తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లో పర్యటించిన రీజినల్ డైరెక్టర్

కాగజ్‌నగర్, ఆగస్టు 13: కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం పురపాలక వరంగల్ రిజినల్ డైరెక్టర్ షాహిద్ మసూద్ పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులపై దగ్గరుండి పర్యవేక్షించారు. వర్షాలు విస్తారంగా కురుస్తున్న పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అంజయ్యకు సూచించారు.

తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 13: తపాలా శాఖ అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల తపాలా సహాయ పర్యవేక్షకుడు రాథోడ్ రామారావు అన్నారు. శ్రీరాంపూర్ పోస్టాఫీసు ఆవరణలో వివిధ పోస్టాఫీసు పథకాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోస్టాఫీసులు ప్రజల అవసరాలకు అను గుణంగా డిజిటల్‌గా రూపాంతరం చెందాయన్నారు. వివిధ పొదుపు, జీవితబీమా, ప్రమాద బీమా పథకాలు అందిస్తున్నాయన్నారు. గ్రూప్ యాక్సిడెంటల్ గార్డ్ పాలసీలో ఏడాదికి 520 రూపాయలు చెల్లిస్తే 10లక్షల ప్రమాద బీమా, 749 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల ప్రమాద బీమా కవరేజీ లభిస్తుంద న్నారు. రోడ్డు ప్రమాదం, విద్యుదాఘాతం, పాముకాటుతో వ్యక్తి మరణిస్తే ఈ బీమా ద్వారా కుటుంబానికి రక్షణ లభిస్తుందన్నారు. 18 ఏళ్ల నుంచి 65 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులను సూచించారు. సమావేశంలో శ్రీరాంపూర్ సబ్ పోస్ట్ మాస్టర్ సందీప్, రమేశ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

కాసిపేట, ఆగస్టు 13: విధులపై నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యంపల్లి, కాసిపేట, కోమటిచేను, కొండాపూర్ , ధర్మారావుపేట, మల్కేపల్లి పంచాయతీల్లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నాలాలు, డ్రైనేజీలను శుభ్రం చేయాలని సూచించారు. సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్టు తయారీని పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షిస్తూ సిబ్బందితో చేయించాలన్నారు. ఆయన వెంట ఎంపీవో సప్దర్ అలీ, పంచా యతీ కార్యదర్శులు ఉన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని యువకుడి మృతి


యువకుడి మృతదేహం

బెల్లంపల్లి(తాండూర్)/రెబ్బెన, ఆగస్టు 13: తాండూర్ మండ లంలోని రేచిని అండర్ బ్రిడ్జిపైన మంగళవారం గుర్తు తెలియని రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి (35) మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే 8712580664 నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

హిందువులపై దాడులను నియంత్రించాలి

మందమర్రి టౌన్, ఆగస్టు 13:: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నియంత్రించాలని పట్టణ వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కోరారు. మందమర్రిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అక్కడ ప్రభుత్వం పడిపో యిన వెంటనే హింస పెరిగిపోయి హిందూ దేవాలయాలను కూల్చివేయడంతో పాటు హిందువులను హింస పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో అర్సవెల్లి బాలాజీ, సునీల్‌శర్మ, మాయ రమేశ్ తిరుమల్, అనిల్, సతీష్, కడాలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా పట్టణంలో మంగళవారం హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. పాత బస్టాండ్ నుంచి కాంటా చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం దాడులను అరికట్టాలని కోరారు.

జన్నారం: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు రితీష్‌రాథోడ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు, జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, బద్రినాయక్, గోలి చందు, బోడ తిరుపతి, బెడద గోపాల్, జగన్, లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు మండల కేంద్రంలో మంగళవారం రాత్రి హిందూ సంఘాల నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రావు, నాయకులు చందు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగారామకృష్ణాపూర్‌లో మంగళవారం బంద్ నిర్వహించారు. బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరుముల్ల పోషం, కట్ల ఈశ్వరచారి, సత్యనారాయణ, శ్రీవాస్, జీడి ప్రభాకర్, వేణుగోపాల్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.


మందమర్రిలో మాట్లాడుతున్న పట్టణ వ్యాపార సంఘం నాయకులు

భీమారం: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడులకు నిరసనగా భీమారం మండల కేంద్రంలోబీజేపీ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

● సంక్షిప్తం..

బెల్లంపల్లి(తాండూర్): మండల కేంద్రంలో మంగళవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

- మాదారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎంవీకేపీ ఇంక్లైన్ ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎస్‌ఐ సౌజన్య తెలిపారు. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న బానోత్ రమేశ్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా ఇదే కళాశాలలో కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ కాంపల్లి శంకర్ నియమితులయ్యారు. తెలంగాణ కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు.

నెన్నెల: హైదరాబాదులో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభకు మండల నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమంలో తైదల సమ్మయ్య, లేతకారి గణేష్, తోటపల్లి నాగేష్, లింగంపల్లి మహేష్, లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాసిపేట: అంబేద్కర్ సేన బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన నగురారపు సుమన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మం డల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ సేన ఆలిండియా కార్యదర్శి రెడ్డిమల్ల శ్రీనివాస్ సుమన్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

మందమర్రిరూరల్: రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ నాయకులు హైదరాబాద్‌కు తరలి వెళ్లారు. పార్టీ అధ్యక్షుడు, కేంద్ర న్యాయ శాఖ మంత్రి రాందాస్ అధవాలే హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా కలిసేందుకు వెళ్లినట్లు తెలిపారు.

మంచిర్యాల కలెక్టరేట్: యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్ష 2024 కోసం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ అభ్యర్థులకు అందించే ఉచిత శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 7382620487, 7093466985లో సంప్రదించాలని సూచించారు.

దండేపల్లి: తాళ్ళపేటకు చెందిన ఆత్రం లచ్చు, రాజుగూడ పంచాయతీ పరిధిలో జైతుగూడ గ్రామానికి చెందిన మారినేని ఇస్తారి(భీమయ్య) అనే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇద్దరు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ వారి కుటుంబాన్ని పరామర్శించి, ఒక్కో కుటుంబానికి రూ, 5వేల చొప్పున అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచు మర్సుకోల లచ్చుపటేల్, ఉప సర్పంచులు తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

- మండల కేంద్రానికి చెందిన ఆరిక సురేష్ అనే ఆటో డ్రైవర్‌కు వారం క్రితం రోడ్డు ప్రమాదంలో చేతి విరుగడంతో దండేపల్లికి చెందిన అమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు, సభ్యులు దాతల సహకారంతో సేకరించిన రూ. 5వేలను అందజేశారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నవేని భానుప్రసాద్, అల్లంల కమారస్వామి పాల్గొన్నారు.

- తాళ్ళపేట గ్రామానికి చెందిన ఆత్రం లచ్చు అనే గిరిజనుడు అనారోగ్యంతో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కట్నాక తిరుపతి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక జంగు, మాజీ సర్పంచులు లచ్చుపటేల్, కాంతరావు, పటేల్ పాల్గొన్నారు.

భీమారం: భీమారం నాయకపోడు ఆదివాసీ హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా మనబోతుల కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న మంగళవారం కుమార్‌కు నియామకపత్రం అందజేశారు.

మందమర్రి టౌన్: టీపీసీసీ మీడియా కమ్యునికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఊరు మందమర్రికి చెందిన ముజాహిద్ నియమితులయ్యారు. సామ రాంమోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

కన్నెపల్లి, ఆగస్టు 13: విద్యార్థులు క్రమ శిక్షణతో చదవాలని సీఐ కుమారస్వామి అన్నారు. కన్నెపల్లిలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారండ్రగ్స్ , మత్తు పదార్థాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గంగారాం తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

బెల్లంపల్లి(తాండూర్), ఆగస్టు 13: జాగ్రత్తలు తీసుకోవడం ద్వారానే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చని విద్యుత్ డీఈ రాజన్న అన్నారు. తాండూర్ మండలంలోని అచ్చలాపూర్, గంపలపల్లి గ్రామాల్లో మంగళవారం పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ ప్రభాకర్, సబ్ ఇంజనీర్ కుమార్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిళలు అక్ష్యరాస్యత సాధించాలి

కాసిపేట, ఆగస్టు 13: మహిళలు వంద శాతం అక్షరాస్యత సాధించడం ద్వారానే సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ధర్మారావుపేట, మల్కేపల్లిలోని మహిళల అక్షరాస్యత , అల్లికలు, కుట్టు శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ సప్దర్ అలీ , సఖి లయన్స్ అధ్యక్షులు, డీఆర్‌పీ బండ శాంకరి, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఉమ్మడి జిల్ల కన్వీనర్ రెడ్డిమల్ల ప్రకాష్, డీఆర్‌పీ వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు అన్నపూర్ణ, జగదీష్, కో ఆర్డినేటర్ గుండ సంధ్య , ధనలక్ష్మీ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

చెన్నూరు, ఆగస్టు 13: చెన్నూరులోని మధన పోచమ్మ ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్మల్ డివిజన్ పరిశీలకుడు రాజమౌళి పర్యవేక్షలో మంగళవారం హుండీలను లెక్కించారు. రూ. 5,06,622 నగదు, మిశ్రమ బంగారం 18 గ్రాముల 200 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 969 గ్రాములు వచ్చినట్లు ఈవో రవి తెలిపారు.

కొవ్వొత్తులతో వైద్యుల ర్యాలీ

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 13: కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జిల్లా కేంద్రంలోని వైద్యులు మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు పూజారి రమణ మాట్లాడుతూ . నిందితుడిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, మల్లేష్, పద్మ, రవి ప్రసాద్, విశ్వేశ్వర్‌రావు, రఘునందన్, అన్నపూర్ణ, రాంబాబు, రవీంద్ర ప్రసాద్ , శ్రీలత, కళావతి, అగుమంచి రాణి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

సిర్పూర్(టి), ఆగస్టు13: సిర్పూర్(టి) గ్రామపంచాయతీలో ఎన్‌ఆర్‌ఈజీఎస్, సీఎఫ్‌సీ నిధుల కింద పనులు చేయకుండా ఎంబీరికార్డులు నమోదు చేసి నిధులు స్వాహాచేసిన వారిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో విచారణ జరపాలని బీఆర్‌ఎస్ నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం డౌనల్ ఏరియాలో పలు అభివృద్ధి పనులను, వర్షంతో గుంతలు పడ్డ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీపీలో కొన్నిఅభివృద్ధి పనులు జరగకుండానే నిధులు స్వాహా చేశారని, ఈ విషయంపై రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో విచారణజరిపించి నిధులురికవరీకి చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అస్లాంబీన్ అబ్దుల్లా, మంగిలాల్, లలిత, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

బాధితులకు పరామర్శ..

కౌటాల: మండలంలోని గుండాయిపేటగ్రామంలో జ్వరంతోమృతిచెందిన బాధిత కుటుంబాలను మంగళవారం ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. బాధితులకు అన్నివిధాల అండగా ఉంటామన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

చిర్రకుంటలో వైద్య శిబిరం

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 13: మండలంలోని చిర్రకుంట గ్రామంలో ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యశిబిరంనిర్వహించారు. ఈసందర్భంగా శిబిరాన్ని మాజీ ఎంపీపీ మల్లికార్జున్ ప్రారంభించి మాట్లాడారు. వృద్ధాప్యంలో వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్యం ద్వారా సులువైన చికిత్స అందజేస్తారన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి శిల్ప, సిబ్బంది సందీప్, గౌతమి, ఇందిరా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ఎన్నికలు

ఆసిఫాబాద్, ఆగస్టు 13: జిల్లాకేంద్రంలోని పీటీజీ గిరిజన గురుకులంలో స్కూల్, కాలేజీకౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ప్రవీణ్‌బాబు మాట్లాడుతూ గురుకులం ఆదేశానుసారం ఈ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించామన్నారు. మొత్తం 480మంది విద్యార్థులు పాల్గొనగా స్కూల్ పీపుల్ లీడర్‌గా ఏడుగురు పోటీ చేశారన్నారు. సూరజ్ 114ఓట్లతో గెలుపొందగా, కళాశాల పీపుల్‌లీడర్‌గా సీపీఎల్‌గా జంగు 51 ఓట్లతో గెలుపొందినట్లు తెలిపారు.

పాత నేరస్తుల బైండోవర్

చింతలమానేపల్లి, ఆగస్టు 13: మండలతహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీతహసీల్దార్ ముష్కార్‌అలీ ఎదుట పాతనేరస్తులు ఎనిమిదిమందిని మంగళవారం బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. గతంలో వీరు గుడుంబా కేసులో పట్టుబడగా మళ్లీ నేరాలకు పాల్పడకుండా లక్షరూపాల పూచీకత్తుపై బైండోవర్‌చేసి విడుదలచేసినట్లు తెలిపారు.

సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుంది

కాగజ్‌నగర్, ఆగస్టు 13: మున్సిపాల్టీలో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతు ఉంటుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సమ్మెశిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు. సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు

టైలు, బెల్టుల పంపిణీ

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 13: కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో శ్రీమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు టైలు, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు తిరుపతి, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తమ్ముడి చేతిలో అన్న హతం

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 13: డబ్బుల విషయంలో ఇద్దరు అన్నదమ్ముల మధ్య గొడవకాగా తమ్ముడి చేతిలో అన్న హతమైన సంఘటన మండలంలోని మోతుగూడ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. సీఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మోతుగూడ గ్రామంలోని ఆర్‌సీసీ పైపుల ఫ్యాక్టరీలో బీహర్‌కు చెందిన అన్నదమ్ములు సంజయ్‌కుమార్, అజయ్‌కుమార్ కూలీ పనిచేస్తున్నారు. సోమవారం ఫ్యాక్టరీ యాజమాని వరప్రసాద్ వారికి కూలీ డబ్బులు ఇచ్చాడు. రాత్రి అన్నదమ్ముల మధ్య డబ్బుల విషయంలో గొడవ చోటుచేసుకోవడంతో అజయ్‌కుమార్ తన అన్న సంజయ్‌కుమార్‌పై దాడిచేయగా కిందపడి తలకు తీవ్రగాయలయ్యాయి. గాయాలపాలైన సంజయ్‌కుమార్‌ను ఆసిఫాబాద్ ప్రభుత్వఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఫ్యాక్టరీ యాజమాని వరప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజయ్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం..

ఆసిఫాబాద్‌రూరల్: ప్రతిఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. అనంతరం ర్యాలీనిర్వహించి, జాతీయగీతాన్ని ఆలపించారు.

కెరమెరి: 19వతేదీలోగా 5నెలల వేతనాలు ఇవ్వకపోతే 20వతేదీనుంచి పంపులుబంద్‌పెట్టి నిరసనతెలుపుతామని మండలంలోని ధనోరఫిల్టర్‌బెడ్ మిషన్‌భగీరథ కార్మికులుపేర్కొన్నారు. అనంతరం పలుడిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని ఫిల్టర్‌బెడ్ ఇన్‌చార్జి సాయిగణేష్‌కు అందజేశారు.

-మొక్కలునాటిసంరక్షించాలని ఎంపీడీవోఅంజద్ పాషా అన్నారు. మంగళవారం ఆయనమండలంలోని జోడేఘాట్‌లో వనమహోత్సవంలో పాల్గొనిమొక్కలు నాటారు.

వాంకిడి: దోమలనివారణకు చర్యలుతీసుకుంటున్నట్లు హెచ్‌ఈవో రవిదాస్ తెలిపారు. మంగళవారం తేజాపూర్, ఇందాన్ని గ్రామాల్లో దోమల మందు పిచికారి చేశారు.

లింగాపూర్: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఆదివాసీసంఘాల నాయకులు, మూడు మండలాల సార్మేడీలు, కుమరంభీం మనుమడు సోనేరావ్ తదితరులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ రమేష్‌ను ఘనంగా సన్మానించారు.

-మండలంలోని ప్రభుత్వఆసుపత్రిలో రెగ్యులర్ వైద్యాధికారిని నియమించాలని మండలవాసులు కోరుతున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వైద్యుడిని కౌటాల మండలానికి బదలీపై వెళ్లినందున లింగాపూర్‌లో ప్రజలకు వైద్యం చేసేవారు లేరన్నారు.

జైనూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసనగా జైనూర్‌లో మంగళవారం బంద్‌ప్రశాంతంగా జరిగింది. విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రధానవీధుల గుండా భారీ ర్యాలీ, అనంతరంధర్నా నిర్వహించారు. హిందువులపై బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని అధ్యక్షుడు ఆత్రం భీంరావ్ డిమాండ్ చేశారు.

సిర్పూర్(యు): ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని జైనూర్ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ఆత్రం భగవంత్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో బదిలీపై వెళుతున్న పీఎస్‌హెచ్‌ఎం మారుతిని సన్మానించారు.

చింతలమానేపల్లి: స్వాతంత్ర్యంకోసం పోరాడిన మహానుభావులను గుర్తు చేసుకోవడం మన అదృష్టమని బీజేపీ జిల్లాప్రధానకార్యదర్శి దోనిశ్రీశైలం అన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్‌విగ్రహాన్ని నీళ్లు, పాలతో మండల బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం శుద్ధి చేశారు.

బెజ్జూరు: ఎరువులనుఈ-పాస్‌యంత్రాలద్వారా అమ్మాలని వ్యవసాయాధికారి రాజులనాయుడు అన్నారు. మంగళవారం మండలకేంద్రంతోపాటు సలుగుపల్లి, ముంజంపల్లి, బారెగూడలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు.

-వేతనాలుచెల్లించాలని మంగళవారం ఎమ్మార్సీ భవనంలో మధ్యాహ్నభోజన కార్మికులు వినతిపత్రం అందజేశారు. నెలల తరబడి బిల్లులు చెల్లించకపోతే తాము ఏం వండిపెట్టాలని ఆవేదన వ్యక్తం చేశారు.

బెజ్జూరు/దహెగాం: మొక్కజొన్న,చిరుధాన్యాల పంటల యజమాన్యపద్ధతులపై మంగళవారంవ్యవ సాయశాఖ ఆధ్వర్యంలో బెజ్జూరు, దహెగాం మండలకేంద్రాల్లోని రైతువేదికల్లో అవగాహన కల్పించారు.

సిర్పూర్(టి): సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం విద్యావనరుల కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు.

-సిర్పూర్(టి) పశువైద్యశాలలో పనిచేస్తూబదిలీపై వెళ్తున్న వెటర్నరీఅసిస్టెంట్ ప్రభును మంగళవారం గోపాలమిత్రలు, సిబ్బంది సన్మానించారు.

దహెగాం: మండలంలోని రోడ్లుబాగుచేయాలని యువకులు ప్రవీణ్, విఘ్నేష్, గంగాధర్, తదితరులు తహసీల్దార్‌కు, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

కుక్కల దాడిలో దుప్పిమృతి



మృతి చెందిన దుప్పి

సిర్పూర్(టి), ఆగస్టు 13: సిర్పూర్(టి) రేంజ్‌పరిధిలోని చీలపల్లిలో కుక్కలదాడిలో దుప్పి గాయాలపాలుకాగా అటవీ అధికారులు పట్టుకుని పశువైద్యశాలలో చికిత్స చేయించారు. చికిత్స అనంతరంఅటవీ ప్రాంతంలో వదలడానికి ప్రయత్నించగా అంతలోనే దుప్పి మృతిచెందింది. ఈమేరకు ఎఫ్ఆర్వో ఎక్బాల్ హుస్సేన్, డీఆర్వో శ్రీధర్‌చారి,ఎఫ్‌బీవోలు, ఎఫ్ఎస్‌వోలు దుప్పిని ఖననం చేశారు.

ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేయడం నేరం

● సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్

రెబ్బెన, ఆగస్టు 13: ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్ చేయడం నేరమని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడకూడదన్నారు. యువత, గంజాయి, డ్రగ్స్‌కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దన్నారు. కళాశాల సిబ్బంది విద్యార్థుల అవాట్లను, నడవడికను గమనించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రకాష్, జెండర్ స్పెషలిస్ట్ రాణి, అడ్వకేట్లు శ్రీదేవి, వెంకటేశ్వర్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కౌటాల, ఆగస్టు 13: మండలంలోని గుండాయిపేట గ్రామంలో జ్వరాలతో మృతిచెందిన కుటుంబాలను మంగళవారం మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించారు. గ్రామానికిచెందిన జాడె పూజ, కాళీదాస్ జ్వరాలతో మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. గ్రామంలో చాలా మంది జ్వరాలతో బాధపడుతుండడడంతో అదనపు కలెక్టర్‌తో మాట్లాడి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు.

నిధుల కొరత నిర్వహణ భారం..



నిరుపయోగంగా ఉన్న బూర్గుడ రైతువేదిక

- రైతు వేదికలకు మూడేళ్లుగా నిలిచిపోయిన నిధులు
- వీడియో కాన్ఫరెన్స్‌ల నిర్వహణతో అదనపు భారం
- ఖర్చులన్నీ ఏఈవోల జేబుల నుంచే..

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 13: లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతువేదికల నిర్వహణ గాలికొదిలేశారు. మూడేళ్లుగా నిర్వహణ నిధులు రాకపోవడంతో వ్యవసాయ అధికారులే చేతినుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది. కొందరు పట్టించుకోకపోవడంతో రైతువేదికలు అపరిశుభ్రంగా తయారయ్యాయి. రైతులు సమావేశాలు నిర్వహించుకొని పంటల సాగులో కొత్తవిధానాలతోపాటు అధికారుల సూచనలు, సలహాలు తెలుసుకునేందుకు వీలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం2021లో రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా జిల్లాలో వ్యవసాయ క్లస్టర్ల వారీగా 70రైతువేదికలు నిర్మించారు. మూడేళ్లుగా పైసా కూడా రాక పోవడంతో వాటి నిర్వహణ వ్యవసాయ అధికారులకు భారంగా మారింది.

నిర్వహణ ఖర్చులు ఇలా..

రైతువేదికల నిర్వహణ బాధ్యతలను అప్పటి ప్రభుత్వం ఏఈవోలకు అప్పగించింది. నిర్వహణ ఖర్చుల కింద ఒక్కో రైతువేదికకు ప్రతినెల రూ. 9వేలు విడుదల చేయాల్సి ఉంది. ఈ నిధుల్లో పరిశుభ్రతకు, రైతు శిక్షణ తరగతులకు, విద్యుత్ బిల్లులు తదితర వాటికి ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైతువేదికలు ఉపయోగంలోకి వచ్చి మూడున్నరేళ్లు కావస్తోంది. ప్రారంభంలో ఐదు నెలల పాటు నిర్వహణ బిల్లులు చెల్లించారు. ఆ తర్వాత పైసా కూడా రాలేదు.

విద్యుత్ బిల్లులకు కటకట..

కొంతకాలంగా వ్యవసాయశాఖ ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతునేస్తం కార్యక్రమం నిర్వహిస్తోంది. దీనికి విద్యుత్ తప్పనిసరి. ఇప్పటికే రైతువేదికల నిర్వహణ బిల్లులురాక ఇబ్బందులు పడుతున్నామని, వీడియో కాన్ఫరెన్స్‌లతో ఖర్చు తడిసి మోపెడవుతుందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. విద్యుత్‌బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి ఉందని, నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఏఈవోలే స్వీపర్లు..

తక్కువ వేతనానికి రైతువేదికలను ఊడ్చటానికి ఎవరూ ముందుకు రావడంలేదు. దీంతో కొన్నిచోట్ల ఏఈవోలే చీపురు చేతపట్టి శుభ్రం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఏఈవోలు పట్టించుకోని రైతువేదికల్లో అపరిశుభ్రత నెలకొంది. దీంతోపాటు ఆఫీస్ సబార్డినేట్లను కూడా నియమించకపోవడంతో రైతు వేదికలకు తాళం తీసింది. డ్యూటీ మొదలుకొని ముగించుకొని ఇంటికి వెళ్లేవరకు అన్నీ తామై వ్యవహరించాల్సి వస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. సరైన నిర్వహణ లేకపోవడంతో కొన్ని చోట్ల ధర్వాజలు, కిటికీలు చెదలు పడుతున్నాయి. మరో వైపు గ్రామాలకు దూరంగా నిర్మించిన రైతువేదికలకు భద్రత లేకుండా పోయింది.

ప్రతిపాదనలు పంపాం..

రేవూరి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి



రైతువేదికల నిర్వహణ కోసం ప్రభుత్వం నుంచి ప్రతినెల నిధులు రావాల్సి ఉంది. మూడేళ్ల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో వేదికల నిర్వహణలో ఏర్పడుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాను. ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి విద్యుత్ తప్పనిసరి కావడంతో విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం.

రుణమాఫీ కోసం రైతులు ఆందోళన



సహకార బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

బెజ్జూరు, ఆగస్టు 13: ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీపథకం అమలులో అధికారులు జాప్యంచేస్తున్నారని మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయసహకారసంఘం ఎదుట రైతులుఆందోళన చేశారు. ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించిన నిధులు విడుదల చేసినప్పటికీ సహకారసంఘం అధికారులు రైతులఖాతాల్లో జమచేయడంలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు హర్షద్‌హుస్సేన్ అక్కడికిచేరుకుని అధికారులతో మాటాడారు. రెండుమూడు రోజుల్లోగా నిధులు విడుదల చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

రెబ్బెన పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన డీఎస్పీ

రెబ్బెన, ఆగస్టు 13: రెబ్బెన పోలీస్‌స్టేషన్‌ను ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలన్నారు. పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఆన్‌లైన్‌మోసాలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సిఐ చిట్టిబాబు, ఎస్సై చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా కావడి యాత్ర



కావడియాత్రలో పాల్గొన్న భక్తులు

కాగజ్‌నగర్, ఆగస్టు 13: కాగజ్‌నగర్ పట్టణంలో మంగళవారం ఘనంగా కావడి యాత్రను నిర్వహించారు. గంగోత్రి, త్రివేణి సంగమం, అలహాబాద్ తదితరపుణ్యక్షేత్రాల నదుల నుంచి తెచ్చిన జలాలతో బజరంగ్ చౌరస్తా వద్దగల హనుమాన్ ఆలయంలోని శివలింగానికి పూజలు చేశారు. అనంతరం కావడియాత్రను ఈసుగాం శివమల్లన్న ఆలయం వరకు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కావడియాత్ర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బెజ్జూరు ఎస్సై విక్రంపై డీఎస్పీకి ఫిర్యాదు



వివరాలు వెల్లడిస్తున్న బాధితులు

కాగజ్‌నగర్, ఆగస్టు 13: బెజ్జూరు ఎస్సై విక్రంపై డీఎస్పీ కరుణాకర్‌కు మంగళవారం మర్తిడి బాధితులు ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితులు బడికెల సంతోష్, కుటుంబసభ్యులు వివరాలను తెలిపారు. మర్తిడిలో తమ 8ఎకరాల భూమిలో ఉన్న వరిపైరును స్థానిక నాయకుడు బస్రత్‌ఖాన్ ప్రోద్బలంతో మూడురోజుల క్రితం మర్తిడిగ్రామానికి చెందిన దుర్గం అమృత, హన్మంతు, తిరుపతి, మల్లయ్య కలిసి గడ్డిమందు చల్లి వరిపైరుకు నష్టం చేసినట్టు తెలిపారు. న్యాయం చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా ఎస్సై విక్రం తమతో దురుసుగా మాట్లాడారని అన్నారు. మీకు పనిలేదంటూ కులం పేరుతో దూషించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఫిర్యాదును తీసుకోకపోగా తమపంటకు నష్టంచేసిన వారికే సపోర్టు చేస్తూ బూతులు తిట్టాడన్నారు. తమను కులం పేరుతో దూషించినందుకు ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు.

సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి



వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అధికారులు

ఆసిఫాబాద్, ఆగస్టు 13: ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్‌లు, పంచాయతీ అధికారులు, వైద్యఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి అదనపుకలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 5నుంచి9వరకు చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల్లో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చడం, ఇంకుడుగుంతల నిర్మాణం, ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ, తదితరకార్యక్రమాలు నిర్వహించామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించామని తెలిపారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, డీఎంహెచ్‌వో తుకారాంభట్, గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

ఆర్థిక అభివృద్ధి దిశగా కృషిచేయాలి

ప్రజాసంక్షేమం, సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధన దిశగా అధికారయంత్రాంగం కృషి చేయాలని కేంద్రప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్‌సింగ్ అన్నారు. మంగళవారం కేరళ రాష్ట్ర రాజధాని తిరువనంతపురం నుంచి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో వెనకబడిన జిల్లాల్లో ప్రధానమంత్రి గతిశక్తి కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, నీతిఆయోగ్, ప్రధానమంత్రి జన్‌మన్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా అధికారులు పనిచేయాలనితెలిపారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ నుంచి అదనపుకలెక్టర్ దీపక్ తివారి జిల్లాలో అమలుచేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులపై వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు, నీతిఆయోగ్, పోషన్‌అభియాన్, ప్రధాన మంత్రి జన్‌మన్ ఇతర ప్రజాఉపయోగకర పథకాల అమలుదిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రధానమంత్రి గతిశక్తి పథకంద్వారా వారిఅభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, నీతిఆయోగ్ ద్వారా జిల్లాలోని మారుమూల గిరిజనగ్రామాల అభివృద్ధికి చర్యలు చేపట్టడంతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ఆందోళన అవసరంలేదు..

జిల్లాలో సీజనల్ వ్యాధుల ఆందోళన అవసరంలేదని అధికారయంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తుందని అదనపుకలెక్టర్ దీపక్ తివారి ఒకప్రకటనలో తెలిపారు. వివిధ దిన పత్రికల్లో జిల్లాలోని గుండాయిపేట గ్రామంలో డెంగ్యూవల్ల రెండుమరణాలు సంభవించాయని వస్తున్న వార్తలు అవాస్తమన్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధి నిర్ధారణ పరీక్షలో రుజువు కాలేదని తెలిపారు. గుండాయిపేటలో ఈనెల 11నుంచి ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించి 304 మందిని పరీక్షించి 80రక్తనమూనాలను సేకరించి పరీక్షంచగా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్ నిర్ధారణ కాలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాల్లో ఈనెల 16నుంచి వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో సంప్రదించేందుకు కంట్రోల్‌రూం ఏర్పాటు చేసి 9381613858 నెంబరు ఏర్పాటు చేశామన్నారు. జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి తగు చికిత్స పొందాలని తెలిపారు.

మొబైల్ పోతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి: ఎస్పీ



ఫోన్ అందజేస్తున్న ఎస్పీ డీవీ శ్రీనివాస్

ఆసిఫాబాద్, ఆగస్టు 13: ఫోన్ పోయినా, చోరీకి గురైనా ఆందోళన చెందవద్దని సీఈఐఆర్‌ద్వారా తిరిగి పొందవచ్చని ఎస్పీ డీవీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరీకిగురైన రూ.6లక్షల విలువచేసే 30 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో జిల్లా వ్యాప్తంగా 183 ఫోన్‌లు రికవరీచేసి బాధితులకు అందించామన్నారు. అలాగే సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని యాప్స్‌ను ఇన్‌స్టాల్‌చేయరాదని, ఆన్‌లైన్‌లో లోన్లు ఇస్తాం, బహుమతి వచ్చింది, లాటరీతగిలింది, ఉద్యోగంఇస్తాం లాంటి మెసేజ్‌లు వస్తే నమ్మవద్దన్నారు. అలాగే బ్యాంకు అధికారులం అంటూ ఫోన్‌వస్తే వివరాలు తెలప రాదన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్, ఎస్‌బీ సీఐ రాణాప్రతాప్, ఐటీ కోర్ సిబ్బంది శ్రీను, మారుతి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో స్వచ్ఛతపై అవగాహన



కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది

కాగజ్‌నగర్, ఆగస్టు 13: కాగజ్‌నగర్ ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పునర్జీవ సోషల్‌ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి శాంతకుమార్‌శాస్త్రి, ప్రోగ్రాం డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ ప్లాస్టిక్‌రహిత సమాజం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటి పొదుపు, సహజ వనరుల రక్షణ, ప్లాస్టిక్ తగ్గింపు, ప్లాంటేషన్ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన



వాంకిడిలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఎస్సై

వాంకిడి/కౌటాల , ఆగస్టు 13: మండలంలోని బంబార ఆశ్రమ పాఠశాలలో, కౌటాల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలు, సైబర్‌నేరాల నిర్మూలనపై ఎస్సైలు ప్రశాంత్, మధుకర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈవ్‌టీజింగ్, మహిళాచట్టాలు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాలగురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

చింతలమానేపల్లి: సైబర్‌నేరాలపై మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ అన్నారు. మండలంలోని డబ్బాగ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. రుణమాఫీపేరుతో సైబర్‌నేరగాళ్లు మోసాలకుపాల్పడుతున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎర్రన్న, తులసీరాం, దమాజీ, రవీందర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అందాలొలికిస్తున్న శివపల్లి జలపాతం

చింతలమానేపల్లి, ఆగస్టు 13: పచ్చని అడవులు.. ఎత్తైన కొండప్రాంతం.. చుట్టూ పక్షుల కిలకిల రావాలు. జాలువారు తున్న జలపాతం.. చూపరులను ఇట్టే ఆకర్షిస్తోంది. చింతలమానేపల్లి మండలం గూడెం జీపీ పరిధిలోని శివపల్లి జలపాతం. ఇది గ్రామానికి రెండుకిలోమీటర్ల దూరంలోఉన్న అటవీ ప్రాంతంలో ఉంది. ఇటీవల కురిసినవర్షాలకు గుట్టపైనుంచి నీరు జాలువారుతుండడంతో ప్రకృతి ప్రేమి కులు అందాలను అస్వాదిస్తున్నారు. స్థానికులే కాకుండా, ఇతర జిల్లాలు, మహారాష్ట్ర నుంచి పదుల సంఖ్యలో ప్రజలు ఇక్కడి అందాలను చూసేందుకు వస్తున్నారు.



జాలువారుతున్న శివపల్లి జలపాతం



ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 13: సింగరేణి ఉద్యోగులు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని డీఎంఎస్(ఎలక్ట్రికల్) బిశ్వనాథ్ బెహరా అన్నారు. సీసీసీలోని సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఓహెచ్‌లైన్లలో భద్రతపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణివ్యాప్తంగా వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న ఎలక్ట్రికల్ ఇంజనీర్లు, సూపర్‌వైజర్లు, అధికారులు, కాంట్రాక్టు ఉద్యోగులు రక్షణను తప్పనిసరిగా పాటించాలన్నారు. జీఎం సంజీవరెడ్డి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 12: శ్రీరాంపూర్‌ఏరియాలో విధులు నిర్వర్తించి బదిలీపై ఇతర ఏరియాలకు వెళ్తున్న అధికారులు డీజీఎం మల్లయ్య, చక్రవర్తి, సునీల్‌కుమార్‌ను ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియాఉపాధ్యక్షుడు జె శంకర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం పూలమాల, శాలువాలతో సన్మానిం చారు. అనంతరం వారిసేవలను కొనియాడారు.

ఆర్కే-6 సంక్షేమాధికారికి సన్మానం

శ్రీరాంపూర్, ఆగస్టు 12: ఆర్కే-6 సంక్షేమాధికారిగా పనిచేస్తూ కార్పొరేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న కె సునీల్ కుమార్‌ను గనిమేనేజర్ ఈ తిరుపతి, అన్నియూనియన్ల బాధ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రక్షణాధికారి కాదాసి శ్రీనివాస్, ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శి ముష్కెసమ్మయ్య,ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు, కార్యాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

'సింగరేణికే గనులను కేటాయించాలి'

మందమర్రి టౌన్, ఆగస్టు 13: సింగరేణిలో ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ తెలిపారు. మంగళవారం ఏరియాలోని కేకే5 గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. బొగ్గుబావుల వేలంపాటలపై రాజీలేని పోరాటాలు చేస్తున్నామన్నారు.

'ఉద్యోగులకు నాణ్యమైన అల్పాహారం అందించాలి'

మందమర్రి టౌన్, ఆగస్టు 13: కార్మికులకు నాణ్యమైన అల్పాహారం అందించాలని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, కార్యదర్శి భీమనాథునిసుదర్శన్ పేర్కొన్నారు. మంగళవారం ఏరియాలోని కేకే5 గనిపై కార్మికులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గనుల, డిపార్టుమెంట్ల వద్ద ఏర్పాటు చేసిన క్యాంటిన్‌లలో మధ్యాహ్నం వేళల్లో కార, గారెతోపాటు కిచిడీ లాంటి అల్పాహారం అందజేయాలని డిమాండ్ చేశారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



కర్రె బీరయ్య

శ్రీరాంపూర్, ఆగస్టు 12: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగరేణి ఉత్తమ ఉద్యోగులను ఎంపికచేశారు. ఆర్కే-6లో ఎస్‌డీఎల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న కర్రె బీరయ్య సంస్థఉత్తమఉద్యోగిగా ఎంపికయ్యారు. ఆయన కొత్తగూడెంలో జరిగే ఉత్సవాలలో సీఎండీఎన్ బలరాం చేతులమీదుగా సన్మానం పొందుతారు. 20ఏళ్లుగా బీరయ్య ఒక్కప్రమాదం కూడా జరుగకుండా పని చేశారు. 2023లో 140మస్టర్లు చేయగా, 4030.46టన్నుల బొగ్గును వెలికితీశారు. ప్రతి సంవత్సరం సంస్థకు తగినవిధంగా తన నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ విధులు నిర్వర్తించారు. ఎస్‌డీఎల్ యంత్రాన్ని ఎప్పటికప్పుడు సరియైన పద్ధతిలో మెయింటెన్ చేస్తూ రక్షణ సూత్రాలను విధిగా పాటిస్తూ అధికారుల మన్ననలు పొందారు.

ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా..

శ్రీరాంపూర్ ఏరియా ఉత్తమఉద్యోగులుగా ఆర్కే-5నుంచిమల్లేశం, సమ్మయ్య, ఆర్కే-6 నుంచి సుదర్శన్, లక్ష్మయ్య, ఆర్కే-7నుంచి నాగరాజు, దేవయ్య, ఆర్కే-న్యూటెక్ నుంచి సాంబయ్య, భూమయ్య, ఎస్ఆర్పీ-1నుంచి వెంకటేశ్వర్ రావు, సమ్మయ్య, ఎస్ఆర్పీ-3,3ఎ నుంచి రోమాజీ, గోపియా, ఐకె-1ఎ నుంచి సురేష్‌బాబు, మహేష్, ఇందారం ఓసీపీ నుంచి ఈశ్వర్, రమేష్, శ్రీరాంపూర్ ఓసీపీ నుంచి వెంకటేశ్వర్లు, సురేష్, శ్రీరాంపూర్ సీహెచ్‌పీ నుంచి కోటేశ్వర్‌రావు ఎంపికయ్యారు. వీరిని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి సన్మానిస్తారు. అలాగే ఉత్తమవిద్యార్థులుగా సింగరేణి ఉన్నతపాఠశాల పదోతరగతి విదార్థిని జివజీరా, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి సాయివర్షన్ ఎంపిక య్యారు.

కాసిపేట: కాసిపేట 1వగనిలో మెరుగైన ప్రతిభ కనబర్చిన ఉత్తమకార్మికులను మంగళవారం గని అధికారి భూశంకరయ్య వెల్లడించారు. మంద సమ్మయ్య, సీహెచ్ రాజును ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేశారు. వీరికి మందమర్రిలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవంలో మందమర్రి జీఎం ప్రశంసా పత్రాలు, అవార్డులు అందజే యనున్నట్లు తెలిపారు.

మందమర్రి టౌన్: మందమర్రి ఏరియాలో 14 మంది కార్మికులను ఉత్తమ కార్మికులుగా ఎంపిక చేసినట్లు పీఎం శ్యాంసుందర్ తెలిపారు. కల్వల శంకర్, బుద్దసాని చంద్రమోహన్, పల్లపు మల్లేష్, కోటయ్య, మంద సమ్మయ్య, సీహెచ్ రాజు, గోలెం శ్రీనివాస్, గంగారపు వేణుగోపాల్, బానోత్ భరత్, జంగం శ్యాంకుమార్, రాజశేఖర్, మొగిలి, మహేశ్వర్ ఎంపికయ్యారని తెలిపారు. ఏరియా ఉత్తమ్మఉద్యోగిగా పొట్ట రాజలింగయ్య ఎంపికైనట్లు తెలిపారు. ఈయనకు కొత్తగూడెంలో సింగరేణి సీఎండీ సన్మానించనున్నట్లు తెలిపారు.

ఘనంగా జనక్‌ప్రసాద్ జన్మదినం

శ్రీరాంపూర్, ఆగస్టు 12: ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ జన్మదిన వేడుకలు శ్రీరాంపూర్-నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన కేక్‌కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. జనక్ ప్రసాద్ దంపతులకు ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు ఆధ్వర్యంలో పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జనక్‌ప్రసాద్ మాట్లాడుతూ, తన తుదిశ్వాస ఉన్నంతవరకు కార్మికవర్గం కోసం పోరాడుతానని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జాతీయసమితి సభ్యుడు సీహెచ్ భీమ్‌రావు, ఉపప్రధాన కార్యదర్శులు గరిగె స్వామి, ల్యాగల శ్రీనివాస్, కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, కేంద్ర కమిటీ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ్ రవి, జిల్లా ఉపాధ్యక్షుడు జింజుపల్లి నర్సింగ్, ఆర్ మహేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: మందమర్రి ఏరియాలోని కేకే5 గనిపై మంగళవారం జనక్‌ప్రసాద్ జన్మదినవేడుకలను ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నరేందర్, సూర్యనారాయణ, రవి,సదయ్య,రాజేందర్‌తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక భద్రతా చెక్కులు పంపిణీ

శ్రీరాంపూర్, ఆగస్టు 12: శ్రీరాంపూర్ ఉపరితల గనిలో మంగళవారం సాంఘిక భద్రతా చెక్కులు పంపిణీ చేశారు. ఈపీ గ్రీసర్ అండ్ హెల్పర్‌గా పనిచేస్తున్న చంద్రమౌళి, జనరల్ మజ్దూర్ బాదం రాజమల్లు ఇటీవల మరణించగా, వారికుటుంబాలకు ఎస్ఎస్ఎఫ్ కింద రూ.59,100 చొప్పున చెక్కులు మంజూరయ్యాయి. వాటిని ఓసీపీ మేనేజర్ బ్రహ్మాజీ మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాచర్ల చంద్రశేఖర్, సహాయపిట్ కార్యదర్శి నల్లపు సత్తయ్య, రక్షణాధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు సాధించిపెట్టిన నాయకుడు మహేంద్ర

మందమర్రి టౌన్, ఆగస్టు 13: సింగరేణిలో కార్మికులకు అనేక హక్కులను సాధించిపెట్టిన నాయకుడు కేఎల్ మహేంద్ర అని ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. మంగళవారం ఏరియా వర్కుషాపులో కేఎల్ మహేంద్ర వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సలేంద్ర సత్యనారాయణ, భీమనాథుని సుదర్శన్, ఆర్నకొండ అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.